# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 73 ప్రకాశం, శుక్రవారం 12- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## జిల్లా పోలీసు పనితీరుపై సమీక్ష నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి,

నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులపై సమగ్రంగా ఆరా తీసి, పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఐజి

చెడునడతగల వ్యక్తులపై నిత్యం నిఘా ఉంచాలి.....దౌర్జన్యాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి.

జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు చోటు చేసుకోకుండా పటిష్ట నిఘా ఉంచాలి.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా .... నేరాలు నియంత్రణ,లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, కీలక కేసుల పురోగతి, గంజాయి రవాణా/విక్రయం నియంత్రణ, క్రైమ్ మేనేజ్‌మెంట్ వంటి పలు అంశాలపై గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి, %ఖూా% , జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, %ఖూా% , తో కలిసి పోలీసు అధికారులతో సింగరాయకొండ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో నమోదైన కేసుల వివరాలను ఐజీ గారు సమీక్షించి, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్రంగా ఆరాతీశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో పెట్రోలింగ్, గస్తీ నిర్వహణను మరింత బలోపేతం చేసి నేరాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నేర దర్యాప్తుల్లో వృత్తి నైపుణ్యం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయిలను గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. ప్రజా భద్రతను అత్యంత ప్రాధాన్యతగా భావించి, కేసులు తగ్గించుటకు మరింత చర్యలు తీసుకోవాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న కీలక కేసుల విచారణను వేగవంతం చేసి, నిందితులకు చట్టపరమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో శాంతి భద్రతల కోసం నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

జిల్లాలో గంజాయి రవాణా, సరఫరా, నిల్వను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఐజీ , తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టి, పాత నేరస్థులు%–%రిపీటెడ్ అఫెండర్లపై నిఘా ఉంచి, పెట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, స్పీడ్ చెకింగ్, వాహన తనిఖీలు, బారికేడ్లు, రిఫ్లెక్టివ్ డ్రమ్ములు ఏర్పాటు చేయాలని, డ్రంకన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఐజీ ఆదేశించారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించే బాధితులకు ధైర్యం, నమ్మకాన్ని కల్పించే విధంగా ప్రతి కేసును పోలీస్ అధికారులు, సిబ్బంది సున్నితంగా వ్యవహరించాలని ఐజీ , సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు హాజరత్తయ్య, నాగరాజు, రామారావు, ప్రసాద్, రాజేష్ కుమార్ మరియు ఎస్సైలు పాల్గొన్నారు.....









## గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి మృతి



క్రైమ్ కౌంటర్ న్యూస్ .....ప్రకాశం జిల్లా.... గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. 1994లో టిడిపి తరఫున గిద్దలూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ప్రజలతో కలిసిమెలిసి పని చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన అనుమలవీడు గ్రామంలో నిర్వహించనున్నట్లు కుమారుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు....

## కొత్త డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్

### ఒక్కో సంఘానికి రూ.15 వేలు




నెల్లూరు కంచర్ల మల్లికార్జున క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,నూతనంగా ఏర్పాటయిన డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. రూ.3 కోట్ల రివాల్వింగ్ ఫండ్ ను ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2 వేల కొత్త డ్వాక్రా సంఘాలకు రూ.15 వేల చొప్పున అందించనున్నారు. ఈ మొత్తాన్ని ఆయా సంఘాల సభ్యులు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. సంఘం ఖాతాలోనే నిల్వ ఉంటుంది. సంఘం నిధి పెంచేందుకు, సభ్యుల అవసరానికి అనుగుణంగా అంతర్గతంగా అప్పులు మంజూరు చేసుకునేందుకు, బ్యాంకుల ద్వారా ఎక్కువ మొత్తంలో సంఘానికి రుణం మంజూరయ్యేందుకు రివాల్వింగ్ ఫండ్ ఉపయోగపడుతుంది. త్వరలో సంఘాల ఖాతాల్లో నిర్దేశిత మొత్తం జమ కానుంది. ఆయా సంఘాల జాబితాను ఇప్పటికే జిల్లాలకు పంపగా తదుపరి చర్యలను తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశిస్తూఉత్తర్వులు జారీ అయ్యాయి.

## పొగాకులో అన్యపదర్ధలు నిర్మూలన శిక్షణ కార్యక్రమం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, పోన్నలూరు మండల పరిధిలోనిచెరువుకొమ్ముపాలెం గ్రామంలో పొగాకు రైతులకు పొగాకు లో పురుగు మందుల అవశేషాలు నిర్మూలన, అన్య పదార్థాలు నిర్మూలన, తల త్రుంచుట, పొగాకు ఉత్పత్తిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు శిక్షణ సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో 26వ పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణాధికారి వి. శివకుమార్ మాట్లాడుతూ పొగాకు పంట లో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. నారును తగిన సమయం లో పొలంలో నాటలని పేర్కొన్నారు. సమగ్ర సస్య రక్షణ చర్యలు,ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చు అని తేలిపారు. రైతులు ఉత్తమ యజమాన్య పద్ధతులను పాటించాలనీ,విచ్చలవిడి గా పురుగుమందులు వినియోగించడం వలన వచ్చే అనర్థాలు వివరించారు, బోర్డు వారు సిఫారసు చేసిన పురుగు మందులనే ఉపయోగించాలని తెలిపారు.రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం లో తగు జాగ్రత్తలు పాటించాలని ప్రధానం గా జీవామృతం ఎరువులను పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలని అన్నారు. రైతులు పొగ నాట్లు ఒకేసారి కాకుండా రెండు మూడు దఫాలుగా సాగు చే సుకోవాలని తెలిపారు.పొగాకు పంటలోసిటిఆర్ఐఅధికారులు సూచించిన పురుగు మందులను మాత్రమే అవసరం అయిన మోతాదులో పిచికారి చెయ్యాలి అన్నారు. పొలం, బారన్ కౌలు ను సైతం తగ్గించాలనీ అన్నారు. పొగాకు లో ఈ అన్య పదరదలు లేకుండా చూసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఐ.టి.సి కంపెనీ ప్రతినిధి విజయ్ , జి.పి.ఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాస్ , పొగాకు రైతులు, పొగాకు బోర్డు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసీన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా ,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రామాయపట్నం పోర్టు నుండి ఒంగోలుకు, కావలి కి అనుసంధానంగా రోడ్డు మార్గాలను మంజూరు చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని తెలిపారు

## యర్రగొండపాలెం నియోజకవర్గ 25వ సిల్వర్ జూబిలి సెమీ క్రిస్మస్ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ....

క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా..... గురువారం నాడు దోర్నాల పట్టణం నందు భారత్ పెట్రోల్ బంకు దగ్గర ఉన్న క్రీస్తు సంఘము బిల్డింగ్ ఆవరణంలో డిసెంబర్ 15 సోమవారం సాయంత్రం ఎర్రగొండపాలెం పట్టణంలో ఎన్జీవో కాలనీ నందు జరుగుతున్న 25వ సిల్వర్ జూబ్లీ సెమీ క్రిస్మస్ వేడుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ క్రిస్మస్ వేడుకలు యర్రగొండపాలెం నియోజకవర్గ %మీూా% శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ , ఆధ్వర్యంలో జరుగును, ఈ కార్యక్రమం నకు సంబంధించిన వాల్ పోస్టర్లు ,దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమమునకు నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చాట్ల గంగయ్య, దోర్నాల మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుకు సింగ ఏసు దానము, దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పూర్ణ కంటి జేమ్స్, ఏఐసీసీ ప్రెసిడెంట్ యలకపాటి ప్రేమన్న, మండల యూనియన్ జాయింట్ సెక్రెటరీ యలకపాటి రంజిత్ రాజు, క్రీస్తు సంఘము డైరెక్టర్ సింగ రాజేష్, చట్ల రాజు తదితర పాస్టర్లు పాల్గొన్నారు.....



# అయ్యప్ప భక్తులకు అన్న వితరణ.. డాక్టర్ ఆకుపాటి వెంకటేష్





**పామూరు, డిసెంబర్ 11, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో గురువారం ప్రముఖ రియల్టేర్ ఆకుపాటి రమణయ్య కుమారుడు ప్రకాశం జిల్లా ఎంపీటీ సంఘం అధ్యక్షుడు , పామూరు రెండవ ఎంపీటీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ సతీమణి రేణుక ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆంజనేయ, భవాని, వెంకటస్వామి, శివ భక్తులకు అన్న వితరణను ఏర్పాటు చేస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ చైర్మన్ గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య లు తీర్థప్రసాదాలను, స్వామి వారి చిత్రపటాన్ని వారికి అందజేశారు.

# లోక సభ హౌస్ కమిటీ సమావేశం




**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** పార్లమెంట్ భవనములో లోక్ సభ హౌస్ కమిటీ చైర్మన్ డా. మహేష్ శర్మ ఆధ్వర్యంలో సమావేశం గురువారం జరిగింది.ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బ్రిడ్జ్ ను ఏర్పాటు చేసిన.. షేక్ షంషూర్

## షేక్ షంషూర్ ను అభినందించిన గ్రామస్తులు





**పామూరు, డిసెంబర్ 11, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని ఇరువూరు రోడ్డు లో కొత్త నీళ్ల ట్యాంకి దగ్గర సిమింట్ రోడ్డు కు అనుసంధానం గా తన సొంత నిధులతో ప్రముఖ టిడిపి నాయకులు షేక్ షంషూర్ బ్రిడ్జి ని నిర్మించారు. గత కొంతకాలంగా పాదచారులకు, వాహనదారులకు ఎంతో ఇబ్బందిగా ఉన్న ఈ బ్రిడ్జిని నిర్మించిన టీడీపి నాయకులు షేక్ శంషుర్ ను గ్రామస్తులు అభినందించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ ఈఓ అరవింద, ఇర్రి కోటిరెడ్డి, షేక్ హజిగౌస్, పందిటి హరీష్, ఆర్ ఆర్ రఫీ, తడికమల్ల సుబ్బారావు, వార్డ్ నెంబర్ నాయబ్ రసూల్, మోబినా మౌలాలి, కోడిగుంపల నాయబ్ రసూల్, కావేరి రసూల్, చిన్న హాజి, షాకీబ్,మరియు టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న.. బొల్లా నరసింహా చౌదరి (పామూరు మండల టిడిపి అధ్యక్షులు)



**పామూరు, డిసెంబర్ 11, క్రైం కౌంటర్** పామూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో మాజీ సర్పంచి ఏలూరి నరసింహం దశ దినకర్మ కార్యక్రమంలో పావురం మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహ చౌదరి పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నరసింహ కుమారుడు మధుసూదన్ రావు, పీసీ పల్లె మండల టిడిపిఅధ్యక్షులు వేమూరి రామయ్య, పామూరు మండల మాజీ ఎంపీపీగుంటిపల్లి దశరథ రామయ్య, పామూరు మండల మాజీ తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పిసి పల్లి బీసీ సెల్ అధ్యక్షులు కోమటి గుంట్ల వీరయ్య, పామూరు మండల కస్టర్ కో కన్వీనర్ గోళ్ల వీరబాబు, గోళ్ళ వీరాంజనేయులు కరణం కొండయ్య తదితరులు నివాళులు అర్పించినారు

# మాజీ మంత్రి బాలినేని కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ...



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** జిల్లా నలుమూల నుండి హైదరాబాదులోని ఆయన స్వగృహానికి పోటెత్తిన అభిమానులు మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు, ప్రకాశం జిల్లా టైగర్ బాలినేని శ్రీనివాసరెడ్డి కి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు గురువారం హైదరాబాదులోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లి శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..బాలినేని శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరజిల్లి, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటక సుబ్బారెడ్డి, మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి, షేక్ అన్వర్ హుస్సేన్, దొంతుల హరి కిషోర్ (కాపునాడు స్టేట్ వైస్ ప్రెసిడెంట్), ఒంగోలు కార్పొరేటర్ గోలి కోటేశ్వరమ్మ, మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేషు తాళ్లూరు మాజీ జెడ్పిటిసి వెంకటరెడ్డి, జిల్లా నలుమూలల నుండి బాలినేని అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...,..

# పొగాకు పురుగు మందుల శిక్షణ కార్యక్రమం




**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ పోకూరి మాల్యాద్రి,** మండలములోనిశాఖవరం గ్రామంలో పొగాకు రైతులకు పొగాకు లో పురుగు మందుల అవశేషాలు నిర్మూలన, అన్య పదార్థాలు నిర్మూలన, తల త్రుంచుట, పొగాకు ఉత్పత్తిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు శిక్షణ సదస్సు గురువారం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో 27వ పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహాణాధికారి.బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ పొగాకు పంట లో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. నారును తగిన సమయం లో పొలంలో నాటలని పేర్కొన్నారు.సమగ్ర సస్య రక్షణ చర్యలు,ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చు అని తేలిపారు. రైతులు ఉత్తమ యజమాన్య పద్ధతులను పాటించాలి. విచ్చలవిడి గా పురుగుమందులు వాడటం వలన వచ్చే అనర్థాలు వివరించారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజా గోపాల్ మాట్లాడుతూ బోర్డు వారు సిఫారసు చేసిన పురుగు మందులనే ఉపయోగించాలని తెలిపారు,

రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం లో తగు జాగ్రత్తలు పాటించాలని ప్రధానం గా జీవామృతం ఎరువులను పచ్చిరొట్ట ఎరువులు వాడాలి అన్నారు. రైతులు పొగ నాట్లు ఒకేసారి కాకుండా రెండు మూడు దఫాలుగా సాగుచేసుకోవాలని తెలిపారు.పొగాకు పంటలో సిటిఆర్ఐఅధికారులు సూచించిన పురుగు మందులను మాత్రమే అవసరం అయిన మోతాదులో పిచికారి చెయ్యాలి అన్నారు. పొలం, బారన్ కౌలు ను సైతం

తగ్గించాలనీ అన్నారు. పొగాకు లో ఈ అన్య పదరదలు లేకుండా చూసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఐ.టి.సి కంపెనీ ప్రతినిధి విజయ్ , జి.పి.ఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాస్ , పొగాకు రైతులు, పొగాకు బోర్డు క్షేత్ర సహాయకులు.నాగేంద్ర, ఆశ్చర్య బాబు, రైతులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా.....**పొదిలి మండల తహసిల్దార్ , ని కలిసి దివ్యాంగులు పి.జి.ఆర్.ఎస్. లో వచ్చినప్పుడు పడుతున్న ఇబ్బందులను పరిశీలించాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మదార్ వ

వివరాలలోకి వెళితే.. పొదిలి మండలంలోని దివ్యాంగులు తహసిల్దార్ కార్యాలయానికి వినతి పత్రాలు ఇవ్వటానికి వచ్చినప్పుడు అధికారులు పై అంతస్తులో ఉండటం వల్ల దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని దివ్యాంగుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి అర్జీ ఇవ్వటం జరిగింది....

**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...**

జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు ,ని, జాయింట్ కలెక్టర్ శ్రీ. ఆర్.గోపాలకృష్ణ , ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈఓ శ్రీమతి సి.వి. రేణుక....





**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....** బాల్య వివాహాలు చేయటం ద్వారా చిన్న వయసులోనే వారు తమ అమూల్యమైన జీవితాన్ని, అభివృద్ధిని కోల్పోతారని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రకాశం జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ పేర్కొన్నారు గురువారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బాల్య వివాహాల విముక్తి భారత్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా టంగుటూరు మండలం బి నిడమారు గ్రామంలోని కేజీబీ పాఠశాలలో బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది బాల్య వివాహాలు చట్టరిస్తే నేరమని, చిన్న వయసులోనే అభం శుభం తెలియని బాలికలకు బాల్యవాలు చేసి వారికి అమూల్యమైన జీవితాలు నాశనం చేయొద్దని బాలికల అభివృద్ధికి మనందరం సహకరించాలని, బాలిక ఇంటికి భారం అనే ఆపోహలో తల్లిదండ్రులు ఉండాలని ఇటువంటి అపోహల్లో తల్లిదండ్రులు వ్యవస్థ దూరం చేసుకోవాలని ప్రతి బాలిక అభివృద్ధి చెందుతే కుటుంబ వ్యవస్థ, సమాజం అభివృద్ధి చెందినట్టు అని డి సి పి ఓ పి దినేష్ కుమార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టంగుటూరు సింగరాయకొండ ఐసిడిసి సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు కేజీబీవీ ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.....







**క్రైమ్ కౌంటర్ న్యూస్ .....ప్రకాశం జిల్లా.....** బాల్య వివాహాలు చేయటం ద్వారా చిన్న వయసులోనే వారు తమ అమూల్యమైన జీవితాన్ని, అభివృద్ధిని కోల్పోతారని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రకాశం జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ పేర్కొన్నారు గురువారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బాల్య వివాహాల విముక్తి భారత్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా టంగుటూరు మండలం బి నిడమారు గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది బాల్య వివాహాలు చట్టరిస్తే నేరమని, చిన్న వయసులోనే అభం శుభం తెలియని బాలికలకు బాల్యవాలు చేసి వారికి అమూల్యమైన జీవితాలు నాశనం చేయొద్దని బాలికల అభివృద్ధికి మనందరం సహకరించాలని, బాలిక ఇంటికి భారం అనే ఆపోహలో తల్లిదండ్రులు ఉండాలని ఇటువంటి అపోహల్లో తల్లిదండ్రులు వ్యవస్థ దూరం చేసుకోవాలని ప్రతి బాలిక అభివృద్ధి చెందుతే కుటుంబ వ్యవస్థ, సమాజం అభివృద్ధి చెందినట్టు అని డి సి పి ఓ పి దినేష్ కుమార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టంగుటూరు సింగరాయకొండ ఐసిడిసి సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు కేజీబీవీ ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు...

# ఐటీ సంస్థలకు భూములు శ్రీ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు 81 సెంట్లు

**ఏసీఎన్ హెల్త్‌కేర్ ఆర్‌సీఎం సర్వీసెస్ సంస్థకు 1.07 ఎకరాలు**

**నాన్‌రెల్ టెక్నాలజీస్‌కు ఎకరా**

**పర్యాటక రంగంలోను పెట్టుబడులు**

**ఎండాడలో పీవీఆర్ హాస్పటాలిటీ**

**రూ.225.3 కోట్ల పెట్టుబడి**

**మంత్రి వర్గంలో కీలక నిర్ణయాలు**



విశాఖపట్నం, డిసెంబరు 11 విశాఖపట్నంలో కొత్తగా ఏర్పాటుచేస్తున్న ఐటీ కంపెనీలకు భూములు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం భూములు ఇస్తామని హామీ ఇవ్వగా, కేటాయింపునకు ముందే వాటి నిర్మాణ పనులకు ఐటీ సంస్థలు ఏర్పాట్లు చేసుకోవడం విశేషం. శ్రీ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు రుషికొండ ఐటీ పార్క్ హిల్–2పై 81 సెంట్లు కేటాయించారు. ఎకరా రూ.12.4 కోట్లు ఉండగా, రూ.4 కోట్లకు కేటాయించి రూ.6.8 కోట్ల రాయితీ ఇచ్చారు. సంస్థ రూ.62 కోట్ల పెట్టుబడి పెట్టి 500 మందికి ఉద్యోగాలు ఇస్తుంది. బీపీఎం, ఏఐ, క్యుఏ, ఫార్మా, బీమా, బ్యాంకింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో సేవలు అందిస్తుంది. ఈ ప్రాజెక్టును 12 నెలల్లో పూర్తి చేయాలని నిబంధన పెట్టారు.

– ఏసీఎన్ హెల్త్‌కేర్ ఆర్‌సీఎం సర్వీసెస్ సంస్థకు రుషికొండ ఐటీ పార్క్ హిల్–2పై 1.07 ఎకరాలు కేటాయించారు. రూ.30 కోట్ల పెట్టుబడితో 600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. వీరికి భూమి విలువలో రూ.9.9 కోట్లు రాయితీ ఇచ్చారు. ప్రాజెక్టును 12 నెలల్లో ప్రారంభించాలి. హెల్త్ కేర్ రంగంలో పనిచేస్తుంది.

– నాన్‌రెల్ టెక్నాలజీస్‌కు హిల్–2పై నాన్ సెజ్ ఏరియాలో ఎకరా భూమి ఇచ్చారు. రాయితీ రూ.8.4 కోట్లు లభించింది. ప్రాజెక్టును ఏడాదిలో ప్రారంభించాలి. ఏఐ, బ్యాంకింగ్ రంగాల్లో సేవలు అందిస్తుంది. ఈ మూడు ఐటీ సంస్థలకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేయనున్నారు.

పర్యాటక రంగంలో...

– పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఎండాడలో పీవీఆర్ హాస్పటాలిటీ సంస్థ 3 ఎకరాలు లీజుపై కేటాయించారు. అందులో రూ.225.3 కోట్ల పెట్టుబడి పెట్టి నేరుగా 230 మందికి, పరోక్షంగా వేయి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఆ భూమిలో 100 గదులతో హయత్ 5 స్టార్ హోటల్, మైస్ సెంటర్, హాస్పటాలిటీ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటుచేస్తుంది. 66 ఏళ్లకు లీజుకు ఇచ్చారు. మరో 33 ఏళ్లు పెంచుకోవచ్చు. ప్రాజెక్టును 36 నెలల్లో పూర్తి చేయాలి.

– మెగ్‌లాన్ లీజర్స్ సంస్థకు మధురవాడలో 5 ఎకరాలు లీజుకు కేటాయించారు. అందులో రూ.348.12 కోట్ల పెట్టుబడితో 700 మందికి నేరుగా, వేయి మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందులో 250 గదులతో హిల్టన్ 5 స్టార్ హోటల్ నిర్మిస్తారు. ప్రాజెక్టును 36 నెలల్లో పూర్తిచేయాలి.

# పెట్టుబడులు సరే... మౌలిక వసతులేవీ?

**మెట్రో రైలు ప్రాజెక్టు పేరుతో ఫ్లైఓవర్లకు మంగళం**

**రేపు భోగాపురం విమానాశ్రయానికి వెళ్లాలంటే చుక్కలే**

**మాస్టర్ ప్లాన్ రహదారులతో ఒనగూరేదేమీ లేదు**

**ప్లానింగ్‌లో లోపం...ఆచరణ అసాధ్యం**

**ఐటీ పార్కు ప్రాంతంలో సదుపాయాల కొరత**

**సీఎం, ఐటీ మంత్రి దృష్టిసారిస్తేనే సమస్యలు పరిష్కారం**



రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి లోకేశ్‌ల కృషితో కలలో కూడా ఊహించని కంపెనీలు వస్తున్నాయి. కేవలం ఏడాదిన్నర కాలంలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్, సిఫీ, ఏఎన్ఎస్ఆర్ వంటి ఐటీ సంస్థలను విశాఖపట్నం తీసుకువచ్చారు. వీటి ద్వారా భవిష్యత్తులో లక్షల మందికి ఉపాధి లభించనుంది. అయితే ఈ కంపెనీల ద్వారా విశాఖపట్నంలో పెరిగే జనాభాకు అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా మాత్రం ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టడం లేదు. ప్రైవేటు సంస్థలు రూ.లక్షల కోట్లు పెట్టడానికి ముందుకు వస్తున్నప్పుడు ప్రభుత్వం అందుకు తగిన రీతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులపై నిధులు వెచ్చించాలి. కానీ ఆ ప్రస్తావన, ప్రణాళిక ఎక్కడా కనిపించడం లేదు. ఏ ప్రజా ప్రతినిధి, జిల్లా అధికారులు వీటిపై పెదవి విప్పడం లేదు. దీనిపై సీఎం, ఐటీ మంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది.

భోగాపురం వెళ్లాలంటే..ఎలా..? భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే ఏడాది అక్టోబరుకల్లా ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వమే చెబుతోంది. మరుక్షణం విశాఖ విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలు ఆపేస్తామని తూర్పు నౌకాదళం అంటోంది. అంటే విశాఖపట్నం వాసులంతా హైవే మీదుగానే భోగాపురం విమానాశ్రయానికి వెళ్లాలి. విశాఖలో లంకెలపాలెం మొదలుకొని ఆనందపురం వరకూ హైవేపై అనేక జంక్షన్లు ఉన్నాయి. ట్రాఫిక్ చాలా దారుణంగా ఉంటుంది. వీటిలో లంకెలపాలెం, గాజువాక, సత్యం జంక్షన్, మద్దిలపాలెం, హనుమంతవాక, ఎండాడ, పీఎం పాలెం కారుషెడ్ జంక్షన్, కొమ్మాది, ఆనందపురం జంక్షన్లు దాటాలంటే చాలా సమయం పడుతుంది. ఈ జంక్షన్లలో ఫ్లైఓవర్లు నిర్మించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. దీనికి నేషనల్ హైవే అథారిటీ కూడా ముందుకు వచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం 'ఆకాశంలో మబ్బులు చూసి ముంతలో నీళ్లు ఒలకబోసుకున్న' చందంగా వ్యవహరిస్తోంది. విశాఖపట్నంలో స్టీల్ ప్లాంటు నుంచి కొమ్మాది వరకు నిర్మించే మెట్రో రైలు ప్రాజెక్టులో వీటిని చేర్చి డబుల్ డెక్కర్ విధానంలో నిర్మాణాలు చేపడతామని కొత్త పల్లవి అందుకుంది. దీనివల్ల భూసేకరణ సమస్యలు తప్పడంతో పాటు నిధులు ఆదా అవుతాయని అంటోంది. ఈ మెట్రో రైలు ప్రాజెక్టు పదేళ్లుగా నలుగుతోంది. ఇప్పటికీ దానికి పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించలేదు. ఆ ప్రాజెక్టుకు సుమారు రూ.12 వేల కోట్లు అవసరం. డబుల్ డెక్కర్ చేరిస్తే మొత్తం రూ.15 వేల కోట్లు కావాలి. అన్ని నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేవు. కేంద్రాన్ని అడుగుతోంది. వారు ఎప్పుడు కనికరిస్తారో తెలియదు. ప్రాజెక్టు ఎప్పుడు మొదలై...ఎప్పటికి పూర్తవుతుంతో అంచనాలు లేవు. ఇంతా చేస్తే మెట్రో రైలు ప్రాజెక్టు ఆర్థికంగా వెసులుబాటు కాదని హైదరాబాద్ మెట్రో ద్వారానే రుజువైంది. విశాఖపట్నం కంటే ఎన్నో రెట్లు పెద్దదైన హైదరాబాద్‌లోనే దానిని నిర్వహించలేక ఎల్ అండ్ టి వంటి సంస్థ చేతులెత్తేసిందంటే...విశాఖపట్నంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇవన్నీ అభివృద్ధిని అడ్డుకునే వ్యాఖ్యానాలు కావు. కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవాలు. నిధులే లేని వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు పేరు చెప్పి ఫ్లైఓవర్ల నిర్మాణం పక్కనపెడితే భోగాపురం విమానాశ్రయానికి వెళ్లేవారికి నరకం కనిపిస్తుంది. ఈ తిప్పలు లేకుండా వీఎంఆర్‌డీఏ ద్వారా మాస్టర్ ప్లాన్ రహదారులు నిర్మిస్తున్నామని చెబుతున్నారు. వారు ప్రతిపాదించిన మార్గాలలో పినగాడి–వేపగుంట, అడవివరం–శొంఠ్యాం మార్గాలు మాత్రమే విమానాశ్రయానికి వెళ్లే వారికి ఉపయోగపడతాయి. మిగిలినవన్నీ లేఅవుట్లు మీదుగా నిర్మిస్తున్న రహదారులు. విమానాశ్రయానికి వెళ్లేవారికి ఆయా మార్గాల్లో ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడదు. ఇది వాస్తవం. భోగాపురం విమానాశ్రయానికి టాక్సీలో వెళ్లడానికి ఒక వైపు రూ.2 వేలు చెల్లించాలి. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరులకు విమాన ప్రయాణం సమయం కంటే విశాఖ నుంచి భోగాపురం వెళ్లడానికే ఎక్కువ సమయం పడుతుంది. దీనిని గుర్తించి ఫ్లైఓవర్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించాల్సి ఉంది. అదేవిధంగా పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా మౌలిక వసతులు పెంచాలి. ఐటీ పార్కుల్లో ఉద్యోగుల సంఖ్య వేలల్లో పెరుగుతుంది. ఆఫీసు నుంచి బయటకు వచ్చేవారు బస్సుల కోసం నిల్చోడానికి కనీసం బస్టాప్ కూడా లేదు. తినడానికి తిండి, వెళ్లడానికి రవాణా సౌకర్యాలు లేకపోతే చివరకు మిగిలేవి విమర్శలే. డేటా సెంటర్లకు భారీగా నీరు కావాలి. పోలవరం ఎడమ కాలువ నుంచి తీసుకువస్తామని చెబుతున్నారు. ఎక్కడికక్కడ నిల్వ చేయడానికి రిజర్వాయర్లు కావాలి. వాటి నిర్మాణానికి కూడా ప్రణాళికలు లేవు. జిల్లాలో నాయకుల మధ్య సమన్వయలోపం ఉంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు, లోకేశ్‌లు విశాఖపై ప్రత్యేక దృష్టి పెడితేనే వారి కృషికి తగిన ఫలితాలు వస్తాయి. జిల్లా అధికారులు ప్లానింగ్ కొంత వరకే ఉంది. వాటిని కూడా ఆచరణలో పెట్టడానికి నిధుల సమస్య ఉంది.


# ఉందిలే మంచికాలం...

**జిల్లాలో ఆరు రూర్బన్ పంచాయతీలు**

**పదివేల జనాభా, రూ.కోటి వార్షిక ఆదాయం ఉన్న వాటికి గుర్తింపు**

**మిగిలిన వాటిని 1,2,3 గ్రేడ్‌లుగా విభజన**

**డిప్యూటీ ఎంపీడీవోలకు పాలన బాధ్యతలు**



శృంగవరపుకోట.. జిల్లాలో అతిపెద్ద మేజర్ పంచాయతీ. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల గిరిజన గ్రామాలకు ఆనుకుని ఉన్న ఈ పల్లె పట్టణ తరహాలో కనిపిస్తుంది. దాదాపు యాభై వేల జనాభా, రూ.కోటి వార్షిక ఆదాయం కలిగి ఉన్నప్పటికీ ఇక్కడ నివశిస్తున్న ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించలేకపోతోంది. కేవలం పంచాయతీ నుంచి పొందుతున్న సాధారణ నిధులు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సంఘ నిధులు సిబ్బంది వేతనాలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకే కటకటలాడుతోంది. ఇప్పుడిది రూర్బన్ పంచాయతీల జాబితాలో చేరింది. పట్టణ తరహా సదుపాయాలు అందుబాటులోకి రానుండడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగిరిస్తున్నాయి. ఈ విధంగానైనా అభివృద్ధి పథంలో పయనిస్తుందని అంతా భావిస్తున్నారు.

శృంగవరపుకోట, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆరు పంచాయతీలు రూర్బన్‌గా ఆవిర్భవించనున్నాయి. శృంగవరపుకోట, కొత్తవలస, జామి, చీపురుపల్లి, గరివిడి, రామభంద్రపురం పంచాయతీలు ఈ అర్హతను పొందాయి. పదివేలకు పైబడిన జనాభా, రూ.కోటి కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగిన పంచాయతీలు రూర్బన్‌గా మారనున్నాయి. వీటి పాలన బాధ్యతలను డిప్యూటీ ఎంపీడీవోలకు అప్పగించనున్నారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణెదల పవణ్ కల్యాణ్ పంచాయతీ వ్యవస్థలో మార్పునకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. క్లస్టర్ విధానాన్ని రద్దు చేసి రూర్బన్, గ్రేడ్–1,2,3 పంచాయతీలుగా మార్పు చేస్తున్నారు. ఇంతవరకు పంచాయతీ వ్యవస్థలో ఐదు గ్రేడ్‌లుగా ఉన్న కార్యదర్శులను ఇక మీదట మూడు గ్రేడ్‌ల వరకు కుదించనున్నారు. పంచాయతీ కార్యదర్శి హోదాను పంచాయతీ డవలప్‌మెంట్ ఆఫీసర్‌గా మార్చాలనుకుంటున్నారు. దీనిపై కసరత్తు జరుగుతోంది.

# సినిమా



## చిరంజీవితో మూడు సినిమాల్లో ఛాన్స్.

ఒకప్పుడు తెలుగులో క్రేజీ హీరోయిన్. కానీ ఆమె మెగాస్టార్ చిరంజీవితో మూడు సినిమాలు ఎందుకు చేయలేకపోయారో తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. డేట్స్ అడ్జస్ట్ కాకపోవడం.. రజనీకాంత్ సినిమాకు ఇచ్చిన కమిట్‌మెంట్ కారణంగా ఆమె చిరుతో నటించే అవకాశాలను వదులుకోవాల్సి వచ్చిందని అన్నారు. తాను ఎప్పుడు చెప్పిన టైమ్, ప్రాజెక్టులను వదులుకోలేదని.. కమిట్‌మెంట్‌లను ఎప్పుడూ బ్రేక్ చేయలేదని అన్నారు. అలాగే ఈ విషయంపై చిరంజీవికి వ్యక్తిగతంగా వివరించాలని ఉందని ఆమె అన్నారు. ఆమె మరెవరో కాదండి హీరోయిన్ గౌతమి. తెలుగు, తమిళంలో ఎన్నో సినిమాల్లో నటించిన ఆమె .. చిరుతో ఒక్క సినిమా కూడా చేయలేకపోయారు. ఒకానొక సమయంలో చిరంజీవి తనపై అసంతృప్తిగా ఉన్నారని, అందుకు కారణం తాను ఆయనతో మూడు చిత్రాలకు నో చెప్పడమేనని గౌతమి తెలిపారు. రజనీకాంత్ సినిమాకు ముందుగా కమిట్ అవ్వడం వల్ల, డేట్లు క్లాష్ కావడంతో ఈ అవకాశాలను వదులుకోవాల్సి వచ్చిందని ఆమె చెప్పారు.ఒకసారి ఒక సినిమాకు కమిట్ అయిన తర్వాత, ఏ కారణం చేతనైనా డేట్లను మార్చడం లేదా వేరే సినిమాకు కేటాయించడం తాను ఎప్పుడూ చేయలేదని గౌతమి స్పష్టం చేశారు. మంచి చిత్రాలను కోల్పోయినా, తన వృత్తిపరమైన నిబద్ధతను ఎప్పుడూ రాజీ పడలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై చిరంజీవికి వ్యక్తిగతంగా వివరించే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నట్లు గౌతమి పేర్కొన్నారు. బాలకృష్ణతో కూడా కలిసి నటించలేదని, అయితే సౌత్ ఇండియన్ స్టార్స్‌లో చాలా మందితో పనిచేశానని ఆమె వివరించారుతనకు డాన్స్ అసలు రాదని, ప్రత్యేకంగా శిక్షణ తీసుకోలేదని గౌతమి తెలిపారు. ప్లస్ టూ చదువుతున్నప్పుడు బాల అక్క అనే టీచర్ వద్ద కూచిపూడి ప్రాథమిక అంశాలను మాత్రమే నేర్చుకున్నానని తెలిపారు. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత, రోజుకు 18 గంటలు సెట్స్‌లో గడిపి, ప్రతి రోజూ రెండు షిఫ్టులు పనిచేస్తూ, డాన్స్‌ను స్వయంగా నేర్చుకున్నానని ఆమె వివరించారు. రిథమ్, బాడీ మూవ్‌మెంట్స్, యాక్షన్ సీన్ల నుండి పాటల సీక్వెన్స్‌లకు ఎలా మారాలి అనే విషయాలను తన అనుభవం ద్వారా నేర్చుకున్నానని చెప్పారు. ప్రభుదేవా, రాజుసుందరం, సుందరం మాస్టర్ వంటి ప్రముఖ కొరియోగ్రాఫర్‌లు "చిక్కుబుక్కు రైలే" చిత్రం ద్వారా కొరియోగ్రఫీ శైలినే మార్చేశారని ఆమె గుర్తుచేసుకున్నారు. తాను చేస్తున్న పనిని ఎంతో ప్రేమించానని, అందుకే ఎన్ని గంటలు పని చేసినా, నిద్రలేకపోయినా, ఆహారం తీసుకోకపోయినా అలసట అనిపించేది కాదని ఆమె అన్నారు.





## రోజూ ఒక జామకాయ తింటే ఏమౌతుందో తెలుసా..?

ఏడాది పొడవునా లభించే పండ్లలో జామకాయ ఒకటి.. జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్ సీ, అధిక ఫైబర్‌తోపాటు.. ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ పండు అంటే.. సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం.. అయితే.. ముఖ్యంగా చలికాలంలో జామకాయలు ఎక్కువగా లభిస్తాయి.. ఈ సీజన్‌లో తక్కువ ధరకే జామపండు లభిస్తుంది. పోటిషియంతోపాటు.. అనేక పోషకాలు కలిగిన జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలంటునారు ఆరోగ్య నిపుణులు.. ముఖ్యంగా ఈ శీతాకాలంలో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి..రోజూ జామకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

రోగనిరోధక శక్తి పెరుగుతుంది: జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అయి.. పటిష్టంగా మారుతుంది.. ఇది .. సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును శుభ్రపరిచి.. విరేచనం సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

బరువును తగ్గించి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది: జామకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జామపండులోని తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ బరువు తగ్గడంలో సహాయపడతాయి..

గుండెకు మేలు చేస్తుంది: జామపండులోని పోషకాలు పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.. లైకోపీన్ ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేసి.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

డయాబెటిస్‌లో మేలు చేస్తుంది: డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు ఎంతో మేలు చేస్తాయి.. ఈ జామకాయ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది.. అలాగే.. ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. దీనిని రోజు ఒకటి తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ కూడా నియంత్రణలో ఉంటుంది.

ఒత్తిడి నుంచి ఉపశమనం: జామలోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం కలిగిస్తాయి.. దడు చురుకుదనాన్ని పెంచి.. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుతాయి..



## నిమ్మకాయను ఆహారంలో చేర్చుకుంటే శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా..?

సిట్రస్ పండ్లలో రారాజుగా పిలిచే నిమ్మకాయలు కేవలం రుచిని పెంచడానికి మాత్రమే కాదు.. విటమిన్ సి, ఫైబర్‌తో సహా అనేక కీలక పోషకాలకు నిలయం. మీ రోజూవారీ ఆహారంలో నిమ్మకాయను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య లక్ష్యాలను చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయలను తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం..నిమ్మకాయల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

రోగనిరోధక శక్తికి బూస్ట్‌నిమ్మకాయలలో విటమిన్ సి, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రసిద్ధి చెందాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రించడం, వాపు తగ్గించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి.

స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది

పరిశోధనల ప్రకారం.. సిట్రస్ పండ్లలో ఉండే ఫ్లేవనాయిడ్లు మహిళల్లో ఇస్కీమిక్ స్ట్రోక్ రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఫ్లేవనాయిడ్లు ఎక్కువగా తీసుకునే వ్యక్తులకు గుండె జబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

రక్తపోటు అదుపులో..

నిమ్మకాయల్లోని ఫ్లేవనాయిడ్లు రక్తపోటును అణచివేయడానికి సహాయపడతాయి. ఇవి జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులతో కలిసి గుండెను రక్షిస్తాయి. నిమ్మకాయ తీసుకోవడం సిస్టోలిక్ రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.

క్యాన్సర్ నివారణ సిట్రస్ పండ్లను అధికంగా తీసుకునే వ్యక్తులకు, తక్కువగా తీసుకునే వారి కంటే ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం 9శాతం తక్కువగా ఉందని ఒక విశ్లేషణలో తేలింది.

ముఖ్యంగా నిమ్మ తొక్కలు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉండవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి.

ఐరన్ శోషణను నిమ్మకాయల్లోని విటమిన్ సి, ఆహారంలోని ఐరన్ శోషణను పెంచడానికి సహాయపడుతుంది. ఐరన్ అధికంగా ఉండే ఆహారాన్ని, విటమిన్ సి ఎక్కువగా ఉండే నిమ్మకాయలతో కలిపి తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

ఆరోగ్యకరమైన చర్మాన్ని సిట్రస్ రసం వృద్ధాప్య సంకేతాలను నివారించడానికి లేదా తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది చర్మం మందాన్ని తగ్గించి, ముడతలు

## తెలుగోడి పోరాటం వృథా..

దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో భారత జట్టు 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది సౌతాఫ్రికా. మూడో మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరుగుతుంది.గురువారం ముల్లాన్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది, కానీ బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అర్ష్‌దీప్, బుమ్రా భారీగా పరుగులు ఇచ్చారు. దీంతో దక్షిణాఫ్రికా 213 పరుగులు చేసింది. క్వింటన్ డి కాక్ 46 బంతుల్లో 90 పరుగులు చేశాడు. చివరగా, డెనోవన్ ఫెర్రీరా (30 నాటౌట్) డేవిడ్ మిల్లర్ (20 నాటౌట్)తో కలిసి అర్ధ సెంచరీ సాధించి స్కోరును 200 దాటించాడు.సమాధానంగా, భారత జట్టు పేలవమైన ఆరంభాన్ని పొందింది. పవర్ ప్లేలో జట్టు మూడు వికెట్లు కోల్పోయింది. శుభ్మాన్ గిల్ సున్నా పరుగులకే, అభిషేక్ శర్మ 17 పరుగులకే, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఐదు పరుగులకే ఔటయ్యారు. అక్కడి నుంచి, హార్దిక్ పాండ్యాతో కలిసి అక్షర్ పటేల్ ఇన్నింగ్స్‌ను స్థిరీకరించడానికి ప్రయత్నించారు. కానీ హార్దిక్ పాండ్యా (20) 118 పరుగుల వద్ద ఔటైన తర్వాత, భారత జట్టు త్వరగా వికెట్లు కోల్పోయి 162 పరుగులకే ఆలౌట్ అయింది. తిలక్ వర్మ 62 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

దక్షిణాఫ్రికా తరఫున ఓట్నీల్ బార్ట్‌మన్ నాలుగు వికెట్లు పడగొట్టగా. లుంగి న్గిడి, మార్కో జాన్సెన్, లూథో సిపామ్లా తలా రెండు వికెట్లు పడగొట్టారుభారత్: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్.

దక్షిణాఫ్రికా: ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), రీజా హెండ్రిక్స్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), డెవాల్డ్ బ్రూవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జాన్సెన్, లూథో సిపామ్లా, లుంగి ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మన్.




## అటు బుమ్రా, ఇటు అర్ష్‌దీప్..

భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన పొదుపు బౌలింగ్ కు ప్రసిద్ధి చెందాడు. కానీ, గత కొన్ని రోజులుగా అతను దూకుడుగా కనిపించడంలో విఫలమవుతున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ టీ20లో మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ లో ఎప్పుడూ జరగనిది కనిపించింది. నిజానికి, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ లో ఎక్కువగా ఫోర్లు వస్తుంటాయి. సిక్సర్లు కొట్టడం కష్టం. కానీ, న్యూ చండీగఢ్ లో, అతని ఒక ఓవర్ లో రెండు సిక్సర్లు వచ్చాయి.బుమ్రా విషయంలో మొదటిసారి..

అంతర్జాతీయ మ్యాచ్‌లలో బుమ్రా ఒక ఓవర్‌లో రెండు సిక్సర్లు కొట్టడం ఇదే తొలిసారి. బుమ్రా తన రెండో ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. రీజా హెండ్రిక్స్ తన మూడో బంతికి ఒక సిక్సర్ కొట్టగా, డి కాక్ కూడా చివరి బంతికి ఒక సిక్సర్ కొట్టాడు. బుమ్రా వేసిన రెండు బంతులు షార్ట్‌గా ఉన్నాయి. రెండూ సిక్సర్లు వచ్చాయి. బుమ్రా వేసిన ఓవర్‌లో రెండు సిక్సర్లు వచ్చాయన్నమాట. దక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డి కాక్ %ు%20 సిరీస్‌లోని రెండవ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. ఎడమచేతి వాటం ఓపెనర్ కేవలం 26 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ వంటి బౌలర్లను అతను చిత్తు చేశాడు.డి కాక్ టీమిండియా డేంజరస్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ పరిస్థితిని మరింత దిగజార్చాడు. అర్ష్‌దీప్ తన మూడవ ఓవర్‌లో ఏకంగా 13 బంతులు వేశాడు. అతను ఒకే ఓవర్‌లో ఏడు వైడ్‌లు వేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఏ భారతీయ బౌలర్ వేసిన అతి పొడవైన ఓవర్ ఇది. ఒక భారతీయ ఆటగాడు ఒకే ఓవర్‌లో ఏడు వైడ్‌లు వేయడం ఇదే మొదటిసారి.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com